ప్రకాశం జిల్లా తేది:17.08.2022

**ఈ నెల 24న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాకు రాక దృష్ట్యా భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ మరియు ప్రజా ప్రతినిధులు**

**రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు:ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్, ఐపీఎస్., గారు**

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ వైయస్ రాజ శేఖర రెడ్డిగారి మరియు దర్శి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ శ్రీ బూచేపల్లి సుబ్బారెడ్డి గార్ల విగ్రహాల ఆవిష్కరణకు ఈ నెల 24వ తేదీన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారు జిల్లాలోని చీమకుర్తికి రానున్ననేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను, BVSR ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలను, సభ వేదిక ప్రాంతాన్ని మరియు పలు ప్రాంతములను జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి బూచేపల్లి వెంకయమ్మ గారు, జిల్లా కలెక్టర్ శ్రీ ఏ.యస్.దినేష్ కుమార్ IAS గారు, జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపియస్ గారు, ఒంగోలు యంఎల్ ఏ శ్రీ బాలినేని శ్రీనివాస రెడ్డి గారు, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గారు పరిశీలించి వివిధ శాఖల అధికారులకు పలు సూచనలు తెలియజేసారు.

అనంతరం జిల్లా ఎస్పీ గారు చీమకుర్తి పోలీస్ స్టేషన్ ను సందర్శించి ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం భద్రత, బందోబస్తు, బారికేడ్ల ఏర్పాట్లు, పార్కింగ్ ప్రదేశాలు, సీఎం కాన్వాయ్ రూట్, సభా వేదిక మరియు ఇతర అంశాలపై పోలీసు అధికారులతో చర్చించి, పలు సూచనలు తెలియచేసి, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

తదుపరి ఎస్పీ గారు విగ్రహాల ఆవిష్కరణ ప్రాంతాన్ని, సభా వేదిక, విఐపి పార్కింగ్, బారికేడ్ల ఏర్పాటు, హెలిప్యాడ్ ప్రదేశాన్ని మరియు ఆయా చుట్టూ ప్రక్కల ఉన్న పరిసరాలను స్వయంగా తిరిగి పరిశీలించి పోలీస్ అధికారులకు పటిష్ట భద్రతా మరియు బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని ఎస్పీ గారి ఆదేశించారు.

ఎస్పీ గారి వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఒంగోలు డిఎస్పీ యు.నాగరాజు, DSB DSP బి.మరియాదాసు, ఒంగోలు రూరల్ సిఐ ఆర్ రాంబాబు మరియు తదితరులు ఉన్నారు.






FAREWELL PARTY
CSE


PRAKASAM POLICE
PRAKASAM POLICE
CHIMAKURTHY POLICE STATION
సత్యమేవ జయతే
AWM-630VG
PRAKASAM POLICE
2022







